'ఉపాధి' రికార్డుల పరిశీలన

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అంబుడ్స్ మన్ ఖాదర్ భాషా ఉపాధి రికార్డులను బుధవారం పరిశీలించారు. తొలుత ఆయన ఎంపిడిఒ కృష్ణప్రసాద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఎంపిడిఒ కార్యాలయంలో ఉపాధి హామీ విభాగాలలో రికార్డులను పరిశీలించారు. అనంతరం ఉపాధి సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. వేసవి నేపథ్యంలో పనులను త్వరగా గుర్తించి పనులు కల్పించాలని ఆదేశించారు.

అడ్డగోలుగా రోడ్డు నిర్మాణం

- భూసేకరణ లేకుండానే విస్తరణ పనులు
- అడుగడుగునా నాణ్యతాలోపం
- చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు

ఫిల్లింగ్‌కు ఉపయోగిస్తున్న నాసిరకం మెటీరియల్

ప్రజాశక్తి - సీతానగరం

రాజమహేంద్రవరం-చినకొండేపూడి రహదారి నిర్మాణంలో పలు అవకతవకలు చోటు చేసుకుంటున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని, భూసేకరణ చేయకుండానే విస్తరణ పనులు చేపట్టారని, పనుల్లో సైతం నాణ్యత లోపిస్తుందని స్థానికులు చెబుతున్నారు. కళ్లెదుటే ఇంతటా జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టనట్టు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది.

రాజమహేంద్రవరం నుంచి చినకొండేపూడికి సుమారు 18 కిలోమీటర్ల మేర నాలుగు లైన్ల రహదారిని నిర్మిస్తున్నారు. దీని కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.70 కోట్లను విడుదల చేసింది. రోడ్డుతో పాటు 20 కిలోమీటర్ల సిసి డ్రెయినేజీలు, 11 కిలోమీటర్ల సిసి రోడ్డు, 7 కిలోమీటర్ల బిటి రోడ్డు, పద్మాలగున్నర మీటర్లపై పైపు కల్వర్టులు, 20 మీటర్ల వెడల్పుతో స్లాబ్ కల్వర్టులు, విద్యుత్ స్తంభాల నిర్మాణం చేపట్టింది. ఈ పనుల్లో నాణ్యత ప్రమాణాలు కానరావట్లేదు. ముగ్గళ్ల, రఘుదేవపురం మధ్యన గోదావరి మాత విగ్రహం వద్ద కల్వర్టు నిర్మాణాన్ని చేపట్టారు. కాంక్రీట్ వేయడానికి ఏర్పాటుచేసిన సెంట్రింగ్ కూలిపోయింది. విస్తరణలో భాగంగా కొన్ని చోట్ల రోడ్డుకిరువైపులా మట్టి ఫిల్లింగ్ చేయాల్సి ఉంది. కాని పనికిరాని వ్యర్థాలతోనూ దీన్ని పూడ్చారని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయాన్ని స్థానికులు ఎంఎల్ఎ దృష్టికి తీసుకెళ్లారు. కాంట్రాక్టర్‌ను ఆయన పిలిచి మందలించినా ఫలితం లేదని స్థానికులు చెబుతున్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా ఇరువైపులా ఆక్రమణలు తొలగించడంలోనూ నిబంధనలు పాటించలేదని స్థానికులు తెలిపారు. ఈ మేరకు కొంత మంది న్యాయస్థానాలను సైతం ఆశ్రయించారు. భూసేకరణ చేయకుండానే రోడ్డు నిర్మాణం చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే రహదారి నిర్మాణం ప్రారంభించి నాలుగు సంవత్సరాలు పూర్తయింది. రెండో పొర పనులు నేటికీ పూర్తిరాలేదు. డ్రెయినేజీ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.

సవరించిన అంచనాలు

రూ.70 కోట్లతో ఇప్పటి వరకూ రోడ్డు విస్తరణ పనులను చేపట్టారు. ఇప్పటి వరకూ కాంట్రాక్టర్‌కు రూ.30 కోట్లబిల్లులు చెల్లించారు. ఇంకా రూ.40 కోట్లు చెల్లించాల్సి ఉంది. ఇదిలా ఉండగా భూసేకరణ చేయడానికి కాంపెన్సేషన్, నిర్వాసితుల నష్ట పరిహారం, పెరిగిన నిర్మాణ వ్యయం మొత్తం రూ.104 కోట్లు అవుతుందని అధికారులు అంచనాలను సవరించారు. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. దీనిపై ప్రభుత్వం నుంచి ఇంకా ఎలాంటి ఆదేశాలు రాలేదు. త్వరలో ఎన్నికల కోడ్ రానుంది. ఇదే జరిగితే రహదారి పనులు పూర్తిగా నిలిచిపోయే ప్రమాదం ఉంది.

కోర్టు కేసులు

ఎటువంటి అనుమతులు లేకుండా భూసేకరణకు సంబంధించి అధికారులు వ్యవహరిస్తున్న విధానంపై పలువురు హైకోర్టును ఆశ్రయించారు. గ్రామ కంఠం భూములను రెవెన్యూ అధికారులు సర్వే చేయకుండా రహదారులు, భవనాల శాఖకు అప్పగించారని స్థానికులు చెబుతున్నారు. దీంతో ఇరవైమంది బాధితులు హైకోర్టును ఆశ్రయించారు.

అవినీతిపై ఆధారాలు చూపినా స్పందన లేదు

రాజమహేంద్రవరం-సీతానగరం రోడ్డు నిర్మాణంలో అవినీతిపై పలు ఆధారాలను చూపినా అధికారుల్లో స్పందన లేదు. నిర్మాణ సంస్థ చేపట్టిన పనుల్లో నాణ్యత లేదు. చినకొండేపూడి-రాజమహేంద్రవరం వరకు రోడ్డు నిర్మాణం స్థానిక ప్రజల చిరకాల కోరిక. కాని ఈ రోడ్డు నిర్మాణ పనులు మాత్రం అనుకున్న స్థాయిలో జరగట్లేదు. నాణ్యత ప్రమాణాలు సరిగా ఉండట్లేదు.

-చిడిపి నకుల సురేష్, న్యాయవాది.

సర్వే చేయకుండా రోడ్డు నిర్మాణం తగదు

రఘుదేవపురం గ్రామంలో సర్వే నెంబరు 50/1ఈ లో 102 ఎకరాల 92 సెంట్లు ఉన్నది. అందులో 126 గజాలు నా భార్య పెన్నాడ జయలక్ష్మి పేరున ఐదు షాపులు ఉన్నాయి. ఈ స్థలాన్ని 1995లో కొనుగోలు చేశాను. 2016లో ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా భవనాన్ని ధ్వంసం చేశారు. సర్వే చేయకుండా రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. సహ చట్టం కింద దరఖాస్తు చేసినా వివరాలు ఇవ్వడం లేదు. అధికారుల తీరుపై న్యాయస్థానాన్ని ఆశ్రయించాను. న్యాయస్థానం నుంచి నాకు అనుకూలంగా ఉత్తర్వులు ఇచ్చింది. అయినప్పటికీ అధికారులు పట్టించుకోలేదు. దీనిపై 2021 డిసెంబర్ 20న కాకినాడ కలెక్టరేట్ ఫిర్యాదు చేశాను. విభజన అనంతరం తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్‌కూ ఫిర్యాదు చేశాను. నేటికీ వారు ఎలాంటి చర్యలూ తీసుకోలేదు.

- పెన్నాడ జానకిరామయ్య, బాధితుడు

ప్రతిపాదనలకు అనుమతులు రాలేదు

మొదటి రూ.70 కోట్లతో రహదారి నిర్మాణ పనులు చేపట్టాం. తదుపరి నిర్మాణ అంచనాలు పెరిగాయి. దీన్ని 104 కోట్ల రూపాయలకు సవరించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. ఇంకా ఎటువంటి అనుమతులు రాలేదు.

- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఆర్ అండ్ బి

మార్గదర్శకాలు తప్పక పాటించాలి

కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ఎన్నికల ప్రక్రియలో ఇసి సూచించిన మార్గదర్శకాలను తప్పక పాటించాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి కె.మాధవీలత, జెసి ఎన్.తేజ్‌భరత్, కమిషనర్ కె.దినేష్‌కుమార్, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, సహాయ కలెక్టర్ సి.యశ్వంత్‌కుమార్, ఇతర నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఎలెక్టోరల్ అధికారులు, కలక్టరేట్ ఎన్నికల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో నామినేషన్ల స్వీకరణ నుంచి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకూ వివిధ దశల్లో ఎన్నికల విధుల్లో భాగస్వామ్యం అయ్యే అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. నామినేషన్ స్వీకరణ, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, ఎన్నికల కోడ్ అమలు, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు, పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగు అత్యంత ప్రాధాన్యత కలిగిన విధులు అన్నారు. ఆర్‌ఒ మాన్యువల్ తరచుగా పునశ్చరణ చేసుకోవాలన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, తిరస్కరణ, ఎన్నికల్లో నిలిచే అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పత్రాల రూపకల్పన వరకు ప్రతి ఒక్క అంశంపైనా పూర్తి అవగాహన అవసరమన్నారు. ఈ క్రమంలో రిటర్నింగ్ అధికారులు నిర్వర్తించే బాధ్యతలు అత్యంత కీలకం అన్నారు. మార్గదర్శకాలు అమలులో జాగ్రత్తగా వ్యవహరించాలని, నిష్పక్షపాతంగా విధులను నిర్వర్తించాలన్నారు. నామినేషన్ ప్రక్రియలో ఒక ప్రత్యేక కోర్ టీమ్‌ని ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు ఇవిఎంల తరలింపు, నామినేషన్ల ప్రక్రియ, ఎన్నికల ప్రణాళిక కార్యాచరణపై జెసి తేజ్‌భరత్, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్‌పై మున్సిపల్ కమిషనర్ కె.దినేష్‌కుమార్, ఇవిఎం కమిషనింగ్‌పై ఆర్‌డిఒ ఎ.చైత్రవర్షిణి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో డిఆర్‌ఒ జి.నరసింహులు, కెఎల్.శివజ్యోతి, ఆర్‌వి.రమణా నాయక్, ఆర్.కృష్ణనాయక్, ఎం.మాధురి తదితరులు పాల్గొన్నారు.

పాల శీతలీకరణ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - రాజానగరం

రాజానగరం మండలం సంపత్ నగరంలో పాల సేకరణ, భూపాలపట్నంలో బిఎంసియును కలెక్టర్ మాధవీలత, ఎంఎల్ఎ జక్కంపూడి రాజా, జెసి తేజ్‌భరత్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 170 పాల సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కేంద్రాల ద్వారా పాలను సేకరించి మద్దతు ధరకు కొనుగోలు చేస్తారన్నారు. దళారుల ప్రమేయం లేకుండా నేరుగా ఖాతాలకు సొమ్ము జమవుతుందన్నారు. పాడి కోసం రూ.35 వేలు బ్యాంక్ రుణం మంజూరు చేస్తారన్నారు. చేయూత పథకం ద్వారా కూడా రూ.18,750 చొప్పున ఆర్థిక భరోసాను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ ఎ.చైత్రవర్షిణి తదితరులు పాల్గొన్నారు.

120 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - తాళ్లపూడి

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంతోపాటు ప్రజలకు అవసరమైన అన్ని సేవలను అందించడానికి తాళ్లపూడి మండల యువగళం అన్నివేళలా అందుబాటులో ఉంటుందని పలువురు వక్తలు అన్నారు. మండలంలోని అన్నదేవరపేటలో మండల యువగళం పర్యవేక్షణలో ఎల్.రామానుజమ్మ జ్ఞాపకార్థం టిడిపి కార్యాలయంలో బుధవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. లయన్స్ క్లబ్ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరం లో నిడదవోలు లయన్స్ ఆసుపత్రికి చెందిన డాక్టర్ సిహెచ్ నాగరాజు 120 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో శేషగిరిరావు, దుగ్గిరాల సూర్యప్రకాష్ యువగళం సభ్యులు పాల్గొన్నారు.

వివేకంతో పనిచేస్తే సత్ఫలితాలు

ప్రజాశక్తి-నల్లజర్ల

వివేకంతో చేసిన పని ఏదైనా సత్ఫలితాలు ఇస్తుందని ఉషోదయ పబ్లిక్ స్కూల్ చైర్మన్ మీసాల శ్రీనివాస్ చెల్లారావు అన్నారు. 10వ తరగతి విద్యార్థుల ఫేర్‌వెల్ డేను బుధవారం ఉషోదయ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా చెల్లారావు మాట్లాడారు. కలలు కనడం కాదని కన్న కలలను నెరవేర్చుకునేందుకు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యాభ్యాసంలో పదో తరగతి చాలా కీలకమైన ఘట్టమన్నారు. విద్యార్థులందరూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఎం.లక్ష్మి ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర కల్పనకు కృషి

గుంటూరు పొగాకు బోర్డు ఇడి శ్రీధర్‌బాబు

ప్రజాశక్తి - గోపాలపురం

నాణ్యమైన పొగాకుకు అంతర్జాతీయ మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని, పొగాకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేస్తామని గుంటూరు పొగాకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు తెలిపారు. బుధవారం గోపాలపురం పొగాకు బోర్డులో 2023-24 ఏడాదికి సంబంధించి పొగాకు కొనుగోళ్లను ప్రారంభించారు. రాజమహేంద్రవరం రీజనల్ మేనేజర్ ఎం.ఆదిశేషయ్య, ఆక్షన్ సూపరింటెండెంట్ అమూల్ డి.శ్యామ్ ఆధ్వర్యంలో కొనుగోళు ప్రారంభించారు. రైతులు హై గ్రేడ్ 27 బేళ్లు తీసుకురాగా కిలో రూ.240 చొప్పున కొనుగోలు చేశారు. అనంతరం రైతులతో సమావేశం నిర్వహించారు. ముందుగా రైతులు పలు సమస్యలను ఈడి, అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. హై గ్రేడ్ పొగాకు కేజీ రూ.240 కల్పించడపై నిరాశ వ్యక్తం చేశారు. ఈ ఏడాది తుపాను కారణంగా ప్రకృతి వైపరీత్యంతో 40 శాతం పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. దీని వల్ల పెట్టుబడి ఎక్కువైందన్నారు. దిగుబడి తగ్గిందని పంటకు మంచి గిట్టుబాటు ధర కల్పించకపోతే రాబోయే రోజుల్లో వ్యవసాయం చేయలేమని రైతులు వాపోయారు. బోర్డు సూచించిన పరిమితి దాటిన పొగాకు పంటకు పెనాల్టీ విధించకుండా కొనుగోళ్లు జరపాలని కోరారు. ఈడి శ్రీధర్ బాబు మాట్లాడుతూ గతేడాది హై గ్రేడ్ కిలోకు రూ.210 ధరతో కొనుగోలు ప్రారంభమై ముగింపునకు రూ.287 ధర లభించిందని తెలిపారు. ఈ ఏడాది హై గ్రేడ్ పొగకు ఒక కిలోకు రూ.240 ధర ప్రారంభించినట్లు తెలిపారు. ఇది కేవలం ప్రారంభం మాత్రమే అని కొనుగోళ్ల ముగింపు కాదని ధర పెరుగుతుందని రైతులు అధైర్య పడవద్దన్నారు. ఇతర దేశంలో ధర, నాణ్యమైన పొగాకును బట్టి, ఇతర దేశంలో ఏర్పడిన కొరతను బట్టి డిమాండ్ ఏర్పడి ధర నిర్ణయించబడుతుందని అన్నారు. పరిమితి మించిన పొగాకు పెనాల్టీ అనేది ప్రభుత్వ నిర్ణయం అని అన్నారు. పెనాల్టీ విషయమై రైతుల సమస్యల ప్రభుత్వం, ఉన్నత అధికారులతో చర్చిస్తామన్నారు. గోపాలపురం పొగాకు బోర్డు పరిధిలో 2,286 మంది రైతులు ఉన్నారని అన్నారు. 2780 రిజిస్ట్రేషన్ బ్యానర్లు ఉన్నాయని అన్నారు. 4,799 హెక్టార్ల విస్తీర్ణం పంట సాగు జరుగుతుందని అన్నారు. అయితే ఈ ఏడాదికి 9.9 మిలియన్ కేజీలు పొగాకు ఉత్పత్తి కొనేందుకు అనుమతి లభించిందన్నారు. 12.5 మిలియన్ కేజీల ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందని అంచనా వేశామన్నారు. రైతులకు గిట్టుబాటు ధర లభించేందుకు తమ వంతు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ లీఫ్ మేనేజర్ కళ్యాణ్‌రామ్‌రెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు పిన్నమనేని మధుమోహన్, పరిమి జగదీష్, కొడవటి వెంకటేశ్వరరావు, నందమూరి సత్యనారాయణ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

ఉండ్రాజవరంలో భూహక్కు పత్రాలను పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ నాయుడు

భూహక్కు పత్రాల పంపిణీ

ప్రజాశక్తి- కడియం

మండలంలోని పొట్టిలంక గ్రామంలో పేదల ఇంటి స్థలాల రిజిస్టర్డ్ కన్వేయన్స్ డీడ్స్ (సర్వ హక్కులతో భూ పంపిణీ) కార్యక్రమం సర్పంచ్ కొత్తపల్లి సత్యవతి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సత్యవతి మాట్లాడుతూ గతంలో పంపిణీ చేసిన ఇంటి స్థలం రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి 178 మంది లబ్దిదారులకు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బండారు తాతారావు, వైసిపి నాయకులు కొత్తపల్లి వెంకటేశ్వరరావు, వార్డు సభ్యులు, విఆర్‌ఒ శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చాగల్లు : మండలం మార్కొండపాడు శివారు కుంకుడుమిల్లిలో బుధవారం రిజిస్ట్రేషన్ చేసిన ఇళ్ల పట్టాలను ఎంఎల్ఎ తలారి వెంకట్రావు బుధవారం పంపిణీ చేశారు. అనంతరం శ్మశానానికి వెళ్లే గ్రావెల్ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాజకీయాలకతీతంగా పౌరులందరికీ ఇళ్ల స్థలాలు అందించిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మట్టా వీరస్వామి, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, నాయకులు, తహాశీల్దార్ ఎం.సావిత్రి, ఎంపిడిఒ ఎన్.బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం : పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు అందించడమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని నిడదవోలు ఎంఎల్ఎ జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. బుధవారం ఉండ్రాజవరం, కె.సావరం, పాలంగి గ్రామాల్లో 864 మంది లబ్ధిదారులకు ఇళ్లస్థలాల రిజిస్ట్రేషన్ భూహక్కు పత్రాలను ఎంఎల్ఎ నాయుడు, ఆయన సతీమణి సుమలత, కుమారుడు వరుణ్ సాయి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పాలాటి ఎల్లారీశ్వరి, జడ్‌పిటిసి సభ్యులు నందిగం భాస్కరరామయ్య, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, సర్పంచ్‌లు మెండే వెంకటరావు, బొక్కా శ్రీనివాసు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోడిగుడ్లు ప్యాకింగ్, లోడింగ్ కార్మికులకు
చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

కోడిగుడ్లు ప్యాకింగ్, లోడింగ్ కార్మికులకు చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించి, పనికి తగ్గ వేతనం చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.సుందర్‌బాబు డిమాండ్ చేశారు. బుధవారం గోదావరి ఎగ్ ప్యాకింగ్ అండ్ లోడింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మెండి రాంబాబు అధ్యక్షతన ఉండ్రాజవరంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికుల సంక్షేమం కోసం చట్టబద్ధంగా కార్మికులందరూ కలిసి యూనియన్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం అభినందనీయమన్నారు. ఉండ్రాజవరం, తణుకు పరిసర ప్రాంతాల్లో వివిధ కంపెనీల ద్వారా సుమారు 1000 మంది పైగా కార్మికులు కోళ్ల ఫారాల వద్ద గుడ్లు ప్యాకింగ్ చేసుకుంటూ, లారీల్లో లోడ్ చేస్తూ జీవనోపాధి పొందుతున్నారన్నారు. వీరందరికీ వారాంతపు సెలవులు, ఒటిలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎస్-ఎస్.మూర్తి, యూనియన్ ప్రధాన కార్యదర్శి పి.వెంకట నరసయ్య, సిఐటియు జిల్లా కోశాధికారి కెఎస్‌వి.రామచంద్ర రావు, జిల్లా కమిటీ సభ్యులు గండి కృష్ణ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జువ్వల రాంబాబు, మండల అధ్యక్షులు వివి సుబ్బారావు, మండల ప్రధాన కార్యదర్శి అబ్బు వెంకటేశ్వరరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కే.కేదార్, నిమ్మన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ రిజిస్ట్రేషన్ పత్రాన్ని అందిస్తున్న నాయకులు

నన్నయలో అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి - రాజానగరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం, కాకినాడ ప్రాంగణాల్లో రూ.37.78 కోట్లతో అభివృద్ధి పనులను విసి కెపద్మరాజు ప్రారంభించారు. రాజమహేంద్రవరం క్యాంపస్‌లో చాలా కాలంగా నిలిచిపోయిన భవన నిర్మాణ పనులను రూ.30.28 కోట్లతో పున:ప్రారంభం నిర్మాణానికి రిజిస్ట్రార్ జి.సుధాకర్‌తో కలిసి ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడారు. కాకినాడ ఎంఎస్‌ఎన్ క్యాంపస్‌లో రూ.3 కోట్లతో రోడ్లు నిర్మిస్తున్నామని, రూ.4.5 కోట్లతో నూతన మహిళా వసతిగృహం నిర్మిస్తున్నామని చెప్పారు. అలాగే రాజమహేంద్రవరం క్యాంపస్‌లోని చాలా కాలంగా నిలిచిపోయిన భవన నిర్మాణ పనులను ప్రారంభిస్తున్నా మన్నారు. ఈ క్యాంపస్‌లో రూ.30.28 కోట్ల పనులు నిర్వహిస్తున్నామన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నిధులతో ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఎపిఇడబ్ల్యూఐడిసి) ఆధ్వర్యంలో ఈ పనులు జరుగుతాయన్నారు. పనునలు వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఇంజినీర్లు డాక్టర్ కె.నూకరత్నం, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్.దీప్తి, ఈసీ మెంబర్ గంధం నారాయణరావు, ఎపిఇడబ్ల్యూఐడిసి ఇఇ జయకర్, ఆర్అండ్‌బి డిఇ మధుసూదనరావు, ప్రిన్సిపల్స్, డీన్స్, కో-ఆర్డినేటర్స్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న విసి పద్మరాజు

కార్టూ'నిజం'

రేషన్ బస్తాలపై
మోడీ చిత్రం కోసం కోట్లు వ్యయం

వచ్చే ఎన్నికల్లో వీళ్ల చిత్రాలు మారిస్తే గానీ లాభం లేదురా..!!

18,540 మంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

జిల్లావ్యాప్తంగా 18,540 మందికి రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ విడుదలైందని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత తెలిపారు. బుధవారం తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో ఈ మొత్తాన్ని రైతుల ఖాతాలకు జమచేశారన్నారు. కలెక్టరేట్‌లో జిల్లా నుంచి కలెక్టర్ మాధవీలత, లబ్ధిదార రైతులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతేడాది డిసెంబర్‌లో సంభవించిన మిచాంగ్ తుపాను, భారీ వర్షాలు కారణంగా జరిగిన పంట నష్టానికి సంబంధించిన ఇన్‌పుట్ సబ్సిడీ నిధులను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. రాష్ట్ర విపత్తుల నివారణ సంస్థ మార్గదర్శకాలు మేరకు నష్టాన్ని అంచనా వేసి ఇన్‌పుట్ సబ్సిడీని విడుదల చేశారన్నారు. వ్యవసాయ కేటగిరీలో 15,615 మంది రైతులకు చెందిన 10,487.02 హెక్టార్లకు రూ.1480.52 లక్షలు, ఉద్యన వన పంటల కేటగిరీలో 2,925 మంది రైతులకు చెందిన 1367.47 హెక్టార్లకు రూ.302.13 లక్షలు విడుదల చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు, జిల్లా ఉద్యాన వన అధికారి బి.సుజాత కుమారి, రైతులు, అధికారులు పాల్గొన్నారు.



రైతులకు చెక్కు అందిస్తున్న కలెక్టర్ మాధవీలత

వేమగిరిలో జగనన్న ఆరోగ్య సురక్ష

ప్రజాశక్తి-కడియం

మండలంలోని వేమగిరి గ్రామంలో సచివాలయం-1 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎంపిడిఒ జి.రాజ్‌మనోజ్, డాక్టర్ ఎన్.నాగసాయిమౌర్య ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ శిబిరంలో 378 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 46 మందికి కంటిపరీక్షలు నిర్వహించారు. ఒకరిని ఆరోగ్యశ్రీకి రిఫర్ చేశారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ ఎం.మణిజ్యోష్ణ, డాక్టర్ కె.ప్రణయ్, డాక్టర్ బి.నితీష్, తదితరులు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె.రాజశేఖర్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

రూ.25 వేల ఆర్థిక సాయం

ప్రజాశక్తి -దేవరపల్లి



ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిని దుద్దుకూరుకు చెదిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు కోమలి సతీష్ కుటుంబానికి రూ.25వే ఆర్థిక సాయాన్ని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొడ్డిగార్ల సువర్ణరాజు అందించారు. రాజమహేంద్రవరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సతీష్‌ను ఆయన బుధవారం పరామర్శించారు. జనసేన పార్టీ అన్ని విధాలుగా సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కట్నం గణేష్, నాయకులు పాపోలు ప్రదీప్, బాలశ్రీనివాస్, పి.విక్రాంత్, ఎం.కిరణ్, కిశోర్ పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

బియ్యాన్ని స్వాధీనం చేసుకుంటున్న అధికారులు

26 టన్నుల పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని తాపేశ్వరం గ్రామంలో విఘ్నేశ్వర మోడ్రన్ రైస్ మిల్ లో బుధవారం విజిలెన్స్ అధికారులు దాడులు చేసి 26.787 టన్నుల పిడిఎస్ బియ్యంతో పాటు 15 క్వింటాళ్ల విరిగిన బియ్యం, 50 క్వింటాళ్ల ఊక, 724 క్వింటాళ్ల ధాన్యం, 124.30 క్వింటాళ్ల రంగు మారిన ధాన్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు రీజనల్ విజిలెన్స్ ఎస్పి ఎఎస్వి.సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలగతోడుకు చెందిన ఏరుబండి సురేష్ మోటార్ సైకిల్ పై పిడిఎస్ బియ్యాన్ని రైస్మిల్ కు తరలిస్తుండగా పక్కా సమాచారంతో అతనిని అదుపులోకి తీసుకుని విచారించగా ఈ విషయం బయటపడిందన్నారు. ఈ నేపథ్యంలో రైస్ మిల్లు యజమాని కర్రి దత్తాత్రేయ గురు కష్టారెడ్డి, బియ్యం తరలిస్తున్న సురేష్ లపై 6ఎ కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో విజిలెన్స్ అధికారులు ముత్యాల నాయుడు, నాగ వెంకటరాజు, విజయ్ కుమార్, అలీషా తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ అదృశ్యం

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని చంద్రంపాలెం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ జక్కి వేణుగోపాల్ అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 4వ తేదీ రాత్రి 7 గంటల సమయంలో ఇంటి నుంచి బయలుదేరి మందులు కోసం ఆటో వేసుకుని కాకినాడ వెళ్లాడు. తిరిగి ఇంటికి రాలేదు. అతడు వేసికెళ్లిన ఆటో గొంచాల గ్రామ చివరలో ఉన్నట్లు గుర్తించారు. అతని ఆచూకి తెలిస్తే సామర్లకోట పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - గండేపల్లి

మండలం మల్లేపల్లి గ్రామంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయాలపాలయ్యారు. హైవే పెట్రోలియం పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పెద్దాపురం చెందిన గోపాలం, స్వామి అనే వ్యక్తులు మోటార్ సైకిల్పై రాజమహేంద్రవరం వెళ్లుండగా స్కూల్ బస్సు ఒక్కసారిగా మీదకు రావడంతో ఒక్కసారిగా మోటార్ సైకిల్ను సడన్ బ్రేకు వేశారు. దీంతో అదుపు తప్పి రోడ్డుపై పడిపోవడంతో ఇద్దరూ గాయాలపాలయ్యారు. వీరిని జగ్గంపేటలోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

ఇద్దరికి జైలు శిక్ష

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

ఇద్దరు పిల్లలు, భార్యను వదిలి వేరే మహిళతో కాపరం చేస్తున్న భర్తతోపాటు, ఆ మహిళకు కాకినాడ స్పెషల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జైలు శిక్ష విధించింది. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సర్పవరం స్టేషన్ హౌస్ ఆఫీసర్ వైఆర్కె.శ్రీనివాస్ బుధవారం వెల్లడించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అయినవిల్లి మండలం సిరిపల్లి గ్రామానికి చెందిన పాము సుధారాణికి కాకినాడ సర్పవరం గ్రామానికి చెందిన పాము సుబ్రహ్మణ్యంతో 2007లో వివాహం జరిగింది. ఆ సమయంలో రూ.6 లక్షలతోపాటు, బంగారాన్ని కట్నంగా ఇచ్చారు. వారికి ఇద్దరు ఆడపిల్లల జన్మించారు. కొంతకాలానికి భర్త సుబ్రహ్మణ్యం మరో పి.నాగమణి అనే మహిళతో సంబంధం పెట్టుకుని భార్యను శారీరకంగా, మానసికంగా చిత్రహింసలకు గురిచేశాడు. దీంతో ఆమె స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. ఈ కేసుపై కోర్టు విచారించి బుధవారం భర్త సుబ్రహ్మణ్యానికి 3 సంవత్సరాల జైలు శిక్షతోపాటు, రూ.4 వేలు జరిమానా, పి.నాగమణికి నెల రోజులు జైలు శిక్షతోపాటు, రూ.1000 జరిమానా విధించారు. బాధితురాలు తరపున కాకినాడ స్పెషల్ మొబైల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ఎపిపి జి.విజయ వాదనలు వినిపించారు.

పేరవరంలో అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలోని పేరవరం గ్రామంలో బుధవారం ఉదయం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో సుమారు రూ.15 లక్షల ఆస్తి నష్టం సంభవించింది. గ్రామానికి చెందిన చిట్టురి కామేశ్వర రావుకు చెందిన సప్లై కంపెనీ ఉదయం ఒక్కసారిగా ఉన్నటువంటి మంటలు చెలరేగడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఆటో, మోటార్ సైకిల్, మూడు జనరేటర్లు విలువైన టెంట్ హౌస్ సామగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదానికి సంబంధించి కారణాలు తెలియ రాలేదు. దీనిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి

8 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని పురుషోత్తపట్నం ఏటిగట్టుపై పోలీసులు దాడి చేసి 8 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సీతానగరం ఎస్ఐ రామకష్ణ తెలిపిన వివరాల మేరకు.. పోలీసులకు అందిన సమాచారం మేరకు పురుషోత్తపట్నం ఏటిగట్టుపై తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో గ్రామ శివారు ఆర్చ్ వద్ద గంజాయి రవాణా చేస్తున్న తమిళనాడుకు చెందిన పి.ముత్తు(43)ను పోలీసులు పట్టుకున్నారు. అతని నుంచి 8 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. కొంతకాలంగా అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి తూర్పుగోదావరి మీదుగా తమిళనాడుకు గంజాయిని తరలిస్తున్నట్టు సమచారం ఉందన్నారు. ఈ క్రమంలో పురుషోత్తపట్నం మీదుగా గంజాయి రవాణా చేస్తుండగా పోలీసులు దాడులు చేశారు.

గంజాయితో నిందితుడు

ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడండి

మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు

ప్రజాశక్తి - కోటనందూరు

రానున్న ఎన్నికల్లో ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడాలని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు ప్రజలను కోరారు. బుధవారం రాత్రి కాకినాడ జిల్లా కోటనందూరులోలో టిడిపి మండల అధ్యక్షులు గాడి రాజబాబు, మాజీ ఎంపిపి దంతులూరి చిరంజీవరాజు ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో మాజీ మంత్రులు యనమల రామకృష్ణుడు, చింతకాయల అయ్యన్నపాత్రుడు హాజరయ్యారు. తొలుత యనమల మాట్లాడారు. ఓటును అమ్ముకుంటే జీవితాలు నాశనమవుతాయన్నారు. వ్యవస్థ దుర్వినియోగం అవుతుందన్నారు. నేడు పాలించే పాలకులంతా వ్యాపారస్తులేనన్నారు. అక్రమంగా సంపాదించిన ధనంతో ఓటర్లను ప్రలోభ పెట్టి, ఓట్లను కొనుగోలు చేసుకుంటున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ఇలాంటి నాయకులకు ప్రజలు చెక్ పెట్టాలన్నారు. అనంతరం మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడారు. హామీలను అమలు చేయడంలో జగన్మోహన్‌రెడ్డి పూర్తిగా విఫలమయ్యారన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేశారన్నారు. బ్రాందీషాపులపై రూ.8,300 కోట్లు అప్పు తెచ్చారన్నారు. 25 ఏళ్లకు ఒప్పందం కుదుర్చుకొని మద్యం దందా నిర్వహిస్తున్నారని విమర్శించారు. ప్రజల సొంత భూములను, ఆస్తులను స్వాధీనం చేసుకుని వాటిపై అప్పులు చేసే ఆలోచనలో జగన్మోహన్‌రెడ్డి ఉన్నారన్నారు. టిడిపి తుని నియోజకవర్గ ఇన్‌ఛార్జి యనమల దివ్య మాట్లాడుతూ తనను గెలిపిస్తే తాండవ రిజర్వాయర్‌ను అభివృద్ధి చేస్తానన్నారు. అనంతరం కోటనందూరుకు చెందిన నాయకుల వి.వెంకటగంగాధర్‌రంగనాయకులు, వెలగా వెంకటకృష్ణారావు, కోన వీరబాబు, పల్లా రామకృష్ణుడు ఆధ్వర్యంలో పలువురు టిడిపిలో చేరారు.

బహిరంగ సభలో మాట్లాడుతున్న యనమల రామకృష్ణుడు

మానవ అక్రమ రవాణా నేరం

ప్రజాశక్తి - సీతానగరం

మానవ అక్రమ రవాణా ప్రపంచంలో అతిపెద్ద వ్యవస్థీకృత నేరమని ప్రజ్వల రాష్ట్ర కో-ఆర్డినేటర్ శ్రావ్యశృతి అన్నారు. బుధవారం సీతానగరం ఎంపిడిఒ కార్యాలయంలో మానవ అక్రమ రవాణాపై వ్యతిరేక ఉద్యమం చేస్తున్న ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిడిఒ కృష్ణప్రసాద్, ఎంఇఒ స్వామినాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రావ్యశృతి మాట్లాడారు. మానవ హక్కులకు భంగం కలిగిస్తున్న అతిహేమైన సమస్య మనుషుల అక్రమ రవాణా అన్నారు. వివిధ రకాల ప్రయోజనాల కోసం మనుషులను అమ్మడం, కొనడం నేరపూరిత వ్యాపారం అన్నారు. మానవ అక్రమ రవాణా మూడు అంశాల్లో జరుగుతుందన్నారు. శ్రమ దోపిడీ, అవయవాలు మార్పిడి, లైంగిక దోపిడీ లేదా లైంగిక వ్యాపారం కోసం జరుగుతుందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా సుమారు 40 లక్షల మంది లైంగిక వ్యాపారానికి అక్రమంగా తరలించబడ్డారని సర్వేలు చెబుతున్నాయన్నారు. ఇందులో చిన్నారులు, బాలికలు, మహిళలు, అబ్బాయిలు కూడా ఉన్నారన్నారు. ప్రతి ఏడూ సుమారు 10 లక్షల మంది చిన్నారులు వ్యభిచారంలోకి దింపబడుతున్నారని యునిసెఫ్ నివేదికలు చెబుతున్నాయన్నారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ పరిస్థితి మరీ తీవ్రంగా ఉందన్నారు. పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఒడిశా, కర్ణాటకకు చెందిన మహిళలను సైతం తెలుగు రాష్ట్రాల ద్వారానే ఢిల్లీ, ముంబై, పూణే నగరాలకు అక్రమంగా రవాణా చేస్తున్నారన్నారు. 12 నుంచి 18 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన బాలికలు ఈ కూపంలో ఎక్కువగా చిక్కుకుంటున్నారన్నారు. ఈ హేయమైన వ్యాపారానికి వ్యతిరేకంగా ప్రజ్వల సంస్థ 27 ఏళ్లుగా సంస్థ డైరెక్టర్ పద్మశ్రీ డాక్టర్ సునీతకృష్ణన్ ఆధ్వర్యంలో పనిచేస్తుందన్నారు. ఇప్పటి వరకూ 27వేల మందిని రక్షించామన్నారు. ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని అంగన్‌వాడీలను కోరారు. అనంతరం మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంగన్‌వాడీలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు వరలక్ష్మి, ఇంద్రభారతి, పెదలక్ష్మి, అంగన్‌వాడీలు, ప్రజ్వల సంస్థ ప్రతినిధులు శివకుమార్, అంబర్ సింగ్, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

అవగాహనా సమావేశానికి హాజరైన అంగన్‌వాడీలు

జగనన్న పాలవెల్లువ ప్రారంభం

కడియం : జగనన్న పాలవెల్లువ పథకం కడియం మండలంలో బుధవారం ప్రారంభమైంది. మొదటి దశగా మండలంలోని కడియం, జేగురుపాడు, వేమగిరి గ్రామాల్లో కేంద్రాలు ప్రారంభించి పాలసేకరణ చేపట్టారు. వీటిని ఎంపిడిఒ జి.రాజ్‌మనోజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులకు మునుపెన్నడూ లేని విధంగా ఈ పథకం ద్వారా గిట్టుబాటు ధర దక్కుతుందన్నారు. నాణ్యమైన పాలను రైతులు సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ ఎడి జి.రవివర్మ, ఎపిఎం అప్పలకొండ, కో-ఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎవిఎస్.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గోకవరంలో ఏర్పాటు చేసిన జగనన్న పాల సేకరణ కేంద్రాన్ని వైసిపి నాయకులు సుంకర వీరబాబు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న పాల వెల్లువ కార్యక్రమంలో భాగంగా మండలంలోని 11 గ్రామ పంచాయతీల్లో పాల సేకరణ కేంద్రాలను ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి వెంకటేశ్వరరావు, కో ఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ కష్ణమోహన్, వైసిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, ఎంపిటిసి సభ్యులు తోలేటి రాంప్రసాద్, ఆసుపత్రి అభివద్ధి కమిటీ సభ్యులు కర్రి సురారెడ్డి, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ ముత్యాల ప్రసాద్, ఎంఇఒ చిమ్మిరాజు దొర, పంచాయతీ కార్యదర్శి టంకాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సి కమ్యూనిటీ హాల్ ప్రారంభం

ప్రజాశక్తి-నల్లజర్ల

మండలంలోని పడమట చోడవరంలో ఎస్‌సి కమ్యూనిటీ హాల్‌ను బుధవారం ప్రారంభించారు. సర్పంచ్ హిమబిందు, ఆమె భర్త చందు పంచాయతీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సొంత నిధులు రూ.13 లక్షలతో నిర్మించారు. చందు తల్లిదండ్రులు పెండ్యాల నరసింహమూర్తి, నాగరత్నం ఈ భవనాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కొన్నేళ్ల నుంచి గ్రామంలో ప్రభుత్వ సహకారం ఉన్న లేకున్నా ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్, మద్దిపాటి సుబ్బారావు, మాజీ సర్పంచ్ సిడిపి రమేష్, తూర్పు చోడవరం సర్పంచ్ శంకవరపు వెంకటలక్ష్మి, ఉండవల్లి గోపి, మండ శేఖర్, ఉప్పు నరేష్, ఆలపాటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

ఇంగ్లీష్ పరీక్షకు 272 మంది హాజరు

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు శ్రీ వెలగపూడి రామకష్ణ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం జరిగిన ఇంటర్ పరీక్షలకు 272 మంది హాజరయ్యారని ప్రిన్సిపల్ పావని తెలిపారు. ముగ్గురు విద్యార్థులు గైర్హాజరయ్యారన్నారు. పరీక్ష కేంద్రాన్ని ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు చేసిందన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి వేణు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -రాజ్యమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రవరం రూరల్ బొమ్మూరులో రూ.4.10కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వేణు మాట్లాడుతూ సచివాలయాలు, వాలంటరీ వ్యవస్థలతో పారదర్శకపాలన అందుతుందన్నారు. గత ప్రభుత్వం ప్రజావసరాలపై దృష్టి పెట్టకుండా కాలయాపన చేసిందన్నారు. నేడు రూ.4.10 కోట్లతో పలు అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. ఈ ప్రాంతానికి ఇన్చార్జిగా పంపిన 40 రోజుల్లోనే సుమారు రూ.35 కోట్లతో పలు పనులను ప్రారంభించామని తెలిపారు. సచివాలయాలు, ఆర్‌బికెలు, వెల్‌నెస్ సెంటర్లతో పాటూ అంతర్గత రహదారులు, డ్రెయినేజీలను నిర్మిస్తున్నామన్నారు. అనంతరం మంత్రి బొమ్మూరు రాఘవేంద్రనగర్‌లోని అంగనవాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు. సిబ్బందిని పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి దాసరి రాంబాబు, ఎంపిడిఒ డి.శ్రీనివాసరావు, ఎఇ సంపత్‌కుమార్, ఎఒ భీమరాజు, పంచాయతీ కార్యదర్శి ఎస్.శ్రీనివాసరెడ్డి, ప్రముఖ న్యాయవాది గొందేశి శ్రీనివాసులరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న మంత్రి వనిత

ప్రజాశక్తి - దేవరపల్లి

దేవరపల్లి మండలం రామన్నపాలెం శివాలయంలో బుధవారం జరిగిన విగ్రహ పున్ణ ప్రతిష్టాపన కార్యక్రమానికి హోం మంత్రి డాక్టర్ తానేటి వనిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముగిసిన జనపనార ఉత్పత్తులపై శిక్షణ

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

స్థానిక కలవచర్ల కృషి విజ్ఞాన కేంద్రం, ఆత్మ ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు జనపనార ఉత్పత్తులపై నిర్వహించిన శిక్షణ బుధవారంతో ముగిసింది. ఈ శిక్షణా కార్యక్రమంలో 15 మంది గ్రామీణ మహిళలు, యువ ఔత్సాహిక రైతులు పాల్గొన్నారు. జనపనారతో చేసిన బ్యాగులు, టిఫిన్, లంచ్ బ్యాగులు, సెల్‌ఫోన్ బ్యాగులు, ఆఫీస్ ఫైల్స్ వంటి తయారీపై శిక్షణ ఇచ్చామని కెవికె హెడ్ డాక్టర్ విఎస్‌జిఆర్.నాయుడు తెలిపారు. ప్రస్తుత కాలంలో జనపనార ఉత్పత్తులకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందన్నారు. వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఉత్పత్తులను తయారు చేయాలన్నారు. చివరి రోజు బొమ్మూరులో పి.అమరావతి పర్యవేక్షణలో గ్రామీణ మహిళలకు చీరలపై స్క్రీన్ ప్రింటింగ్‌పై శిక్షణ ఇచ్చారు. ఆత్మ పీడీ వై.జ్యోతిర్మయి, మాట్లాడుతూ ప్రతి మహిళ స్వయం సాధికారత దిశగా అడుగులు వేయాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం గ్రామీణ మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన పంటల అధికారి జెవిఆర్.సత్యవాణి, విశ్రాంత ఛీఫ్ టెక్నికల్ ఆఫీసర్ ఆర్.సుధాకర్, కెవికె స్టాఫ్ విజయవర్ధన్, జక్కంపూడి ప్రభాత్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ పొందిన మహిళలతో అధికారులు

వైద్యరంగం అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - గోపాలపురం

ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం అందించేందుకు, వైద్య రంగం అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్ కృషి చేస్తున్నారని హోం మంత్రి తానేటి వనిత అన్నారు. గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎక్స్‌రే ప్లాంట్, జనరేటర్, అత్యాధునిక ల్యాబ్ పరికరాలు, బ్లడ్ స్టోరేజ్ యూనిట్ కేంద్రాన్ని ఆమె బుధవారం ప్రారంభించారు. రూ.20 లక్షల విలువచేసే డిజిటల్ ఎక్స్‌రే ప్లాంట్‌ను దేవరపల్లికి చెందిన పరమేశ్వర బయోటెక్ సౌజన్యంతో అందించామన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నుంచి రూ.8 లక్షలు విలువగల 62 కెవి జనరేటర్ ఏర్పాటు చేశామన్నారు. 175 టెస్టులు చేసే అత్యాధునిక యంత్రం, బ్లడ్ స్టోరేజ్ యూనిట్ కేంద్రాలను ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేశామన్నారు. డిసిహెచ్ఎస్ ఎం.సనత్ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చైతన్యరాజు, వైద్యులు హేమకుమార్, రాణి, మెర్సి, ఎంపిపి ఉండవల్లి సత్యనారాయణ, జడ్‌పిటిసి కె.లలిత, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యక్షులు వెలగా శ్రీరామ్మూర్తి, సొసైటీ అధ్యక్షులు కూసం రామ్మోహన్‌రెడ్డి, సర్పంచ్ పైడి శిరీష పలువురు నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తా : పితాని

ప్రజాశక్తి - కాకినాడ

రానున్న ఎన్నికల్లో కాకినాడ రూరల్ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని రమ్య ఆసుపత్రి అధినేత డాక్టర్ పితాని అన్నవరం తెలిపారు. బుధవారం తన ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రూరల్ ఎంఎల్‌ఎగా ఉన్న కురసాల కన్న బాబు రాబోయే ఎన్నికల్లో పోటీ చేసినా ఓటమి తప్పదని తన వద్ద అనేక మంది కార్యకర్తలు చెప్తున్నారని తెలిపారు. రూరల్ నియోజకవర్గంలో పితాని అన్నవరం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్ననలు పొందానని తెలిపారు. గడచిన ఐదేళ్ల కాలం నుంచి కాకినాడ రూరల్ అసెంబ్లీ పరిధిలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దగ్గరుండి చూసినట్లు తెలిపారు. వాటిని అధిగమించి సుపరిపాలన అందించాలని అభిప్రాయం తన మనసులో కలిగిందన్నారు. జగన్‌పై ఉన్న అభిమానంతోనే తాను పార్టీకి సేవలం దిస్తున్నానని తెలిపారు. తన సేవలను మెచ్చిన వైసిపి కార్యకర్తల నుంచి వస్తున్న ఒత్తిడితో స్వతంత్రం గానైనా పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

టిడిపి, జనసేన విస్తృతస్థాయి సమావేశం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బైపాస్ రోడ్ లో నూతన పార్టీ కార్యాలయంలో బుధ వారం నియోజకవర్గ టిడిపి జన సేన పార్టీల విస్తృతస్థాయి సమావేశం నిర్వ హించారు. సమావేశం పట్టణ అధ్యక్షుడు దోమ్మేటి రమణ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ముమ్మిడివరం నియోజకవర్గ టిడిపి, జనసేనల ఉమ్మడి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు మరియు అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ గంటి హరీష్ మాధుర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీసు వ్యవస్తను అడ్డ పెట్టుకొని అరాచక పాలన చేస్తున్న వైసిపి ప్రభుత్వానికి చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. ఈ సమావేశానికి ముందు నగర పంచాయతీ పరిధిలోని స్థానిక కాశి వారి తూము సెంటర్ వద్ద అంబేద్కర్ నిలువెత్తు విగ్రహానికి దాట్ల సుబ్బరాజు పుల మాల వేసి ఎన్నికల ప్రచార శంఖారావాన్ని ప్రారంబించారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఎ చెల్లి వివేకానంద, గుత్తుల సాయి, చెల్లి అశోక్, గొలకోటి దొరబాబు, ములపర్తి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రికి మూడు రోజుల పాటు ట్రాఫిక్ మళ్లింపు

ప్రజాశక్తి-రామచంద్రాపురం

కోటిపల్లి మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఈనెల 7 నుంచి 9 వరకు పలు రహదారుల్లో ట్రాఫిక్ మళ్లించినట్లు డిఎస్‌పి బి.రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోటిపల్లి గ్రామంలో యాత్రికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. రావులపాలెం నుంచి యానాం ఏటిగట్టు మీదుగా పోవు వాహనాలు అన్నీ కూళ్ల గ్రామము దుర్గమ్మ గుడి దగ్గర వంతెన మార్గము వైపుగా దారి మళ్లిస్తున్నామన్నారు. యానాం నుంచి రావులపాలెం ఏటిగట్టు మీదుగా పోవు వాహనాలు కోట గ్రామం నుంచి గంగవరం, పామర్రు గ్రామాల వైపుగా మళ్లించామన్నారు. కాకినాడ నుంచి అమలాపురం వైపుగా పంటి మీద ప్రయాణం చేయు వాహనాలు పాత కోట ఏటిగట్టు/ దంగేరు గ్రామం వైపుగానూ, దారి మళ్లించామన్నారు.

యానాం వార్తలు

భూమి పూజ చేస్తున్న ఎంఎల్‌ఎ అశోక్

రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి - యానాం

యానాం కనకాలపేటలోని ఆదిఆంధ్ర పేటలో ప్రజా పనుల శాఖకు చెందిన సుమారు రూ.21.30 లక్షల వ్యయంతో నిర్మించే రోడ్డు నిర్మాణానికి ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం పనులను త్వరితగతిన, నాణ్యతతో నిర్మించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎంఎల్‌ఎను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఒఒ మునిస్వామి, పిడబ్ల్యూడి ఇఇ చంద్రశేఖరన్, ఎఇ కాళ్ల నాగరాజు, పిల్లి భాస్కర్, బొడ్డు ప్రసాద్ పాల్గొన్నారు.

వైభవంగా 'ధనలక్ష్మి' వార్షికోత్సవం

ప్రజాశక్తి - యానాం

యానాం గోపాల్ నగర్‌లోని రామరాజు గార్డెన్‌లో ఉన్న ధనలక్ష్మి కళ్యాణలక్ష్మీ అమ్మ ప్రథమ వార్షికోత్సవం ఆలయ నిర్వహకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం అలంకరించిన వాహనంపై అమ్మవారిని మేళ తాళాలతో ప్రధాన రహదారుల గుండా ఊరేగించారు. గారిడీ, కోబ్రా డాన్సులతోపాటు, వివిధ రకాల నృత్య ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. యాత్రికులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రథమ వార్షికోత్సవాన్ని జయప్రదం చేసిన భక్తులకు ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎంఎల్‌ఎ తలారి

సచివాలయం, ఆర్‌బికెలు ప్రారంభం

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండలంలోని చంద్రవరంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను తలారి వెంకట్రావు ప్రారంభించారు. అనంతరం రిజిస్ట్రేషన్ చేసిన ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దిపాటి శ్రీరామ్మూర్తి, వైసిపి మండల అధ్యక్షుడు చెల్లింకల దుర్గామల్లేశ్వరరావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - కడియం

రానున్న ఎన్నికలకు అధికారులు సిద్ధంగా ఉండాలని, ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించేలా ఇప్పటినుంచే తగిన చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒ జి.రాజ్‌మనోజ్ సూచించారు. బుధవారం మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులకు ఎన్నికల కోడ్‌కు సంబంధించి అవగాహన కల్పించారు. కోడ్ అమల్లోకి వచ్చిన వెంటనే రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయడానికి ముందస్తుగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఏ గ్రామంలో ఎన్ని విగ్రహాలు ఉన్నాయన్నది ఇప్పటి నుంచే వివరాలు సేకరించాలన్నారు. ఆయా గ్రామాల్లో రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు తొలగించడంతోపాటు ప్రభుత్వ కార్యాలయాల్లో ఉండే రాజకీయ నాయకుల ఫోటోలు ఎక్కడా కనబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఫ్లెక్స్‌లు, కటౌట్లు తొలగింపునకు సంబంధించి ఆయా గ్రామాల రాజకీయ నాయకుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అంతేగాక కోడ్ వచ్చిన వెంటనే సచివాలయం ఉద్యోగులకు ఎన్నికల నిబంధనలపై గ్రామ కార్యదర్శులు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది ఈ ఎన్నికల నిబంధనలకు సంబంధించి ఎలాంటి అలసత్వం వహించిశ్రీవ పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నారు. సెల్ ఫోన్ల డీపీలు, సోషల్ మీడియాలో డిపిలుగా రాజకీయ నాయకుల ఫోటోలు పెట్టుకుంటే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు.

భవనాలకు ప్రారంభోత్సవాలు

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని పలు భవనాలకు ప్రారంభోత్సవాలు, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలను మాజీ ఎంఎల్‌ఎ తోట నరసింహం బుధవారం చేశారు. కృష్ణునిపాలెం గ్రామపంచాయతీ పరిధిలో చిన్నూరు గ్రామంలో సర్పంచ్ రౌతు ఆదిలక్ష్మి, ఆధ్వర్యంలో 20.80 లక్షల రూపాయలుతో నిర్మించిన హెల్త్ క్లినిక్ సెంటర్, సిసి రోడ్డుకు శంకుస్థాపన, విరలంకపల్లి గ్రామంలో గ్రామ ఉప సర్పంచ్ అల్లాడ రాంబాబు ఆధ్వర్యంలో హెల్త్ క్లినిక్ సెంటర్, రంపఎర్రంపాలెం గ్రామంలో సర్పంచ్ బాదంపూడి హర్షిత, ఉప సర్పంచ్ దాకారపు ధర్మరాజు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం-1ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు ప్రతి పేదవానికీ చేరుతున్నాయన్నారు. ప్రజల ఆరోగ్య అవసరాలను తీర్చేందుకు హెల్త్ క్లినిక్ సెంటర్లు, సమస్యలు పరిష్కరించాలని గ్రామ సచివాలయాలు, రైతుల సమస్యల పరిష్కారం కోసం ఆర్‌బికెలను నిర్మించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుంకర శ్రీవల్లి, నాయలకు తోట రాంజీ, వీరబాబు, దాసరి చినబాబు, పాటి రాంబాబు, వి.ప్రసాద్, గుల్లా ఏడుకొండలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కాకినాడవారి కోర్టులో

I.A. 112/2024 in O.S. 140/2024

Between:

బొజ్జా రామకృష్ణ ...పిటీషనర్ / వాది

మరియు

1) కోలా చిన్నారావు

2) గుడివాడ రవి ప్రసాద్...రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

పై నెంబరు గల దావా పిటీషన్ ద్వారా పిటీషనర్ మొదటి ప్రతివాది నుంచి తనకు మరియు ఇతర క్రెడిటార్స్‌కు రావలసిన బకాయిలు కప్పిబుచ్చి తన యొక్క దిగువ షెడ్యూలు ఆస్తిని 2వ ప్రతివాది పేరున బదలాయించినందున పిటీషనర్ తన తరుపున మరియు జనరల్ పబ్లిక్ తరుపున పై నెంబరు దావా దాఖలు చేసినందున ఎవరికైన ఆక్షేపణలు ఉన్నచో పై కోర్టువారి ఎదుట **ది. 14-03-2024వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయి తెలియజేసుకొనవలెను. లేనిచో ఆక్షేపణలు లేవని తీర్మానించబడును.

షెడ్యూల్: తూ॥గో॥ జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, సామర్లకోట సబు-రిజిస్ట్రీ పనసపాడు గ్రామం, అచ్చంపేట గ్రామ పంచాయితీ, పట్టా నెం. 263 తాలూకు సర్వే నెం. 77-14లో 484 చ॥గ॥లు స్థలములో దక్షిణంవైపున 204.08 చ॥గ॥లు స్థలములో డో.నెం. 1-20 గల 900 చ॥అడుగులు విస్తీర్ణం కలిగిన ఆర్.సి.సి. డాబా ఇల్లుకు హద్దులు: **తూర్పు:** అ. 40 లు - 30 అడుగులు వెడల్పుగల రోడ్డు; **దక్షిణం:** అ. 46 లు - దారి మార్గము తదుపరి ఇతరుల పెంకుటిల్లు; **పడమర:** అ. 39 లు - ఇతరుల ఆస్తి; **ఉత్తరం:** అ. 47 లు - తుమ్మల వెంకటేశ్వరరావు కొంతమేర, దారి మార్గం కొంతమేర మరియు తదుపరి ఇతరుల పెంకుటిల్లు.

పై హద్దుల మధ్యస్థమైన ఆస్తి అన్ని ఈజిమెంటు హక్కులు, ద్వారబంధములు, కిటికీలతో సహా.

// ఇది శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం జారీ చేయబడినది //

కాకర వెంకటేశ్వరరావు,
పి.వి.ఎస్.ఆర్. మూర్తి, అడ్వకేట్స్
కాకినాడ.
ది.05-03-2024
కాకినాడ,
సెల్: 9848006149

KAKINADA MUNICIPAL CORPORATION

WALK-IN-INTERVIEW

Roc. No.7170/2008/F1 **Dt.05-03-2024**

For the posts of Staff Nurse and Pharmacist (Purely on Contract Basis) to work at First Referral Unit Hospital, Jagannadhapuram, Kakinada.

S.No.	Post Name	Category	Qualifications
1	Staff Nurse (Women)-1 post	ST (W)	1. Intermediate and General Nursing and Mid-wifery Course or 2. MPHA 18 months and General Nursing & Mid-wifery course or 3. B.Sc Nursing / M.Sc. Nursing from recognized Nursing Institute 4. Must be registered with Andhra Pradesh Nursing Mid-wifery Council registration with latest
2	Pharmacist 1 post	General	Intermediate and Diploma in Pharmacy or Higher qualification and must be registered in A.P. Pharmacy Council

Interested and Eligible Candidates may attend the Walk-in-Interview to be held at 3.00 PM on 11-03-2024 at Health Officer Chamber, Municipal Corporation, Nehru Bala Bhavan, Gandhi Nagar, Kakinada along with filled in application form, attested copies of testimonials & Bio-data.

For further details contact in Public Health Section, Municipal Corporation, Nehru Bala Bhavan, Gandhi Nagar, Kakinada during the office working hours & days.

Sd/- **ADDITIONAL COMMISSIONER**
MUNICIPAL CORPORATION, KAKINADA